




## శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

దేశ సమగ్రతకు, సామాజిక మౌలిక వ్యవస్థకు భంగం కలిగించే అనేక బాధాకరమైన దుస్సంఘటనలను 1992 లో మనం ఎదుర్కోవలసి వచ్చింది. వీటిని భారత జాతియావత్తూ ధైర్య సాహసాలతో నిబ్బరంగా ఎదుర్కొన్నది. సంకుచిత దృష్టితో స్వార్థపూరిత శక్తులు కొన్ని దేశంలోని సమాజ ఐక్యతను భగ్నం చేయడానికి గట్టిగా యత్నించినప్పటికీ, భారత దేశ సమైక్యత అవిచ్ఛిన్నమైనదని మరోసారి రుజువైంది. శీఘ్రగతిన సర్వతో ముఖ వికాసానికి, ముఖ్యంగా అట్టడుగు, బలహీన వర్గాలను కడగండ్ల నుండి సత్వరమే సముద్ధరించేందుకు మనం మరింత పటిష్ఠమైన విధానాలను చేపట్ట వలసిన తరుణం ఆసన్నమైంది. అధిక సవాళ్లను శక్తివంతంగా ఎదుర్కొగలిగిన స్వయం సమృద్ధమైన జాతిగా రూపొందవలసిన ఆగత్యం ఏర్పడింది. దీనిని సాధించాలంటే, సామరస్యపూరితమైన వాతావరణం ఎంతైనా అవసరం. శాంతి సామరస్యాలతో భుజం భుజం కలిపి ముందడుగు వేసి, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో కల్లా అగ్రగామిగా ప్రగతి పథంలో ముందుకు నడిపేందుకై మనమంతా యథాశక్తి ప్రతిన పూనాలి. భావితరాలకు బంగారు భవిష్యత్తునిచ్చే రీతిలో 1993ను సముజ్వల ప్రగతివత్సరంగా మలుచుకొందాము.

**లౌకిక తత్త్వమే మన జీవన ధ్యేయం**

### చైతన్యవంతంగా శ్రేయో, వికాస పథకాలు

CIPR Release Order No. 41/Advt/APRO/93, dt. 23.1.93

